క్లుప్తంగా

టౌన్‌ప్లానర్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలి

జమ్మలమడుగు : కడప నగరంలో మున్సిపాలిటీ అప్రూవల్ తీసుకుని నిర్మాణాలు చేపట్టాలని అన్నందుకు వార్డు ప్లానింగ్ సెక్రటరీ రామమోహన్‌పై దాడి చేసిన వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జమ్మలమడుగు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు నిరసన చేపట్టారు. సోమవారం ఉదయం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.టౌన్ ప్లానర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రక్తం గ్రూపు తెలుసుకోవడం తప్పనిసరి

పులివెందుల : ప్రతి ఒక్కరూ తమ రక్తం గ్రూపు తెలుసుకోవడం తప్పనిసరి అని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య అన్నారు. సోమవారంలో కళాశాలలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థినులకు రక్త గ్రూపు నిర్ధారణ, రక్తహీనత నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు రాజు, సిబ్బంది కళాశాల అధ్యాపకులు, పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

జమ్మలమడుగు రూరల్ (మైలవరం): వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకోని అధికారులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి అన్నారు. సోమవారం మండల సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లపై ఖాళీ ప్రదేశాల్లో మురుగు నిలబడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సభ్యులు మాట్లాడూతూ బెస్తవేముల గ్రామ పంచాయతీలోని పొలాల్లో పలు చోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వాటిని పునరుద్ధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బి. రామయ్య, ఎంపీటీసీలు, సర్పంచులు, ఎంపీడీఓ రామచంద్రా రెడ్డి, తహసీల్దార్ తిరుపతయ్య, పాల్గొన్నారు.

ఫీవర్ సర్వే నిర్వహించాలి

చెన్నూరు : గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ వెంకటసుబ్బయ్య, తహసీల్దార్ పఠాన్ అలీఖాన్, ఎంపీడీవో గంగనపల్లి సురేష్ బాబు అధికారులకు సూచించారు. సోమవారం వారు అన్ని శాఖల అధికారులతో తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే అన్ని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

నేడు అభ్యుదయ సాహిత్య ఉపన్యాసం

కడప కల్చరల్ : సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో మంగళవారం అభ్యుదయ సాహిత్య ఉపన్యాసం నిర్వహించనున్నామని యోగి వేమన విశ్వవిద్యాలయం సభ్య కార్యదర్శి, కుల సచివులు ఆచార్య వైపీ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఉదయం 10.00 గంటలకు బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.ఈశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ బాల సాహిత్య రచయిత డీకే చదువులబాబు విశిష్ట అతిథిగా, కథా రచయిత పాలగిరి విశ్వప్రసాద్ గౌరవ అతిథిగా హాజరు కానున్నట్లు వివరించారు. ఈ సదస్సులో వక్త వైఎస్సార్ జిల్లా అభ్యుదయ నవలా సాహిత్యం అనే అంశంపై ప్రసంగిస్తారని తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఏపీఎస్ ఆర్టీసీలో పని చేసి 2014కు ముందు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు చాలీ చాలని పెన్షన్ అందుతోందని, తమకు కూడా ప్రస్తుతం ఇస్తున్నట్లుగా పెన్షన్ సౌకర్యం కల్పించాలని వైఎస్సార్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ ఎల్.రఘునాథ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ కోరారు. 1.9.2014కు ముందు రిటైర్డ్ అయిన కార్మికులకు పెన్షన్ రూ. 800–2500 మధ్య వస్తోందన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్‌కు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళుతున్నామన్నారు.

ఘనంగా అయ్యంకి జయంతి

ప్రొద్దుటూరు కల్చరల్ : రామేశ్వరంలోని గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జింకా సుబ్రహ్మణ్యం, విశ్రాంత తెలుగు పండితులు వి.మునిభాస్కర్ రాజు పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, విశ్రాంత వైమానికదళ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటకొండయ్య, శ్రీనివాసుల రెడ్డి, స్వాతి, పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

చింతకొమ్మదిన్నె : ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ రెడి, సీకేదిన్నె జడ్పీటీసీ పి. నరేన్ రామాంజులు రెడ్డి అన్నారు.సోమవారం నగర కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్ ఉటుకూరు, మండలంలోని తాడిగొట్లలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్న చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారుడు రాజోలి వీరారెడ్డి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, 45వ డివిజన్ కార్పొరేటర్ గుత్తిరెడ్డి అంకమ్మ, మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి, కో కన్వీనర్ కళా యాదవ్, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్‌రెడ్డి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, సర్పంచ్ సుబ్బరాయుడు, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం: మండల పరిధిలోని జంబాపురం, పెద్దచెప్పలి గ్రామ సచివాలయాల ఆవరణలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పి. రవీంద్రనాథరెడ్డి పాల్గొన్నారు. ప్రజలకు వివిధ రకాల సర్టిఫికెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులు రెడ్డి, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఏపీపీఎస్సీ బోర్డు సభ్యులు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు రాజశేఖర్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, సర్పంచ్‌లు చంద్ర లీల, శ్రీనివాసులు రెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జునరెడ్డి, రాజుపాలెం సుబ్బారెడ్డి, చిన్ని తదితరులు పాల్గొన్నారు.



పెండ్లిమర్రి: కళాకారులతో కలసి దప్పువాయిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి

ప్రజల వద్దకు పాలన కోసమే సచివాలయాలు

పెండ్లిమర్రి: గ్రామాల్లో సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకురావాలన్న ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తిప్పిరెడ్డిపల్లెలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని జెడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రజలు స్పందన కార్యక్రమంలో వినతులు ఇవ్వాలంటే మండల కేంద్రాలు లేక జిల్లా కేంద్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ఆ అవసరం లేదన్నారు. అన్ని సమస్యలు గ్రామ సచివాలయంలో పరిష్కరించుకోవచ్చన్నారు. అనంతరం ఎమ్మెల్యే దప్పు కళాకారులతో కలసి దప్పు వాయించి వారిని పోత్సహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు నాగమల్లారెడ్డి, సర్పంచ్ మమత, ఎంపీటీసీ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, తహసీల్దార్ ఉదయ భాస్కర్ రాజు, ఎంపీడీవో జగన్మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.



సింహాద్రిపురం : లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న రామ్మోహన్‌రెడ్డి

సింహాద్రిపురంలో

సింహాద్రిపురం : సింహాద్రిపురం సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ రామ్మోహన్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు బీఎన్ బ్రహ్మానందరెడ్డి, జి.మల్లికార్జునరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ రామ్మోహన్, కో ఆప్షన్ కె.నజీర్ సాహెబ్, మండల స్పెషలాఫీసర్ నాగ లింగాచారి, ఎంపీడీఓ కృష్ణమూర్తి, డీటీ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నేడు రాజుపాలెంలో జగనన్న సురక్ష

వీరపునాయునిపల్లె: మండలంలోని యు.రాజుపాలెం సచివాలయం పరిధిలో మంగళవారం ఉదయం 10గంటలకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు రఘునాథ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి హాజరవుతారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, పాల్గొనాలని ఆయన కోరారు.

రైతులకు తీరిన లో ఓల్టేజీ సమస్య

లింగాలలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు
ఫలించిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కృషి

లింగాల : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కృషి ఫలించింది. లింగాలలోని 33/11కె.వి సబ్‌స్టేషన్‌లో కొత్తగా 8ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చడంతో లో ఓల్టేజీ సమస్య తీరింది. లింగాల సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, కెపాసిటీ తక్కువగా ఉన్నాయని.. వాటి స్థానంలో ఎక్కువ సామర్థ్యం ఉన్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయించాలని రైతులు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి కొద్ది రోజుల కిందట విన్నవించుకున్నారు. దీనిపై ఎంపీ అవినాష్‌రెడ్డి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. సోమవారం అధికారులు సబ్‌స్టేషన్‌లో ఒక 5ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ తొలగించి ఆ స్థానంలో 8ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చారు. దీంతో వ్యవసాయ విద్యుత్ మోటార్లకులో ఓల్టేజీ సమస్య తొలగిపోయిందని... ఇందుకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. టీఆర్ఈ ఈఈ రమణారెడ్డి, ఏడీ భాస్కర్‌రెడ్డి, ఆపరేషన్ ఈఈ హరికేశ్వర నాయక్, పులివెందుల ఏడీ శ్రీకాంత్, లింగాల ఏఈ రమేష్‌బాబులు 8ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ చేశారు. ఈ సందర్భంగా ఏడీఈ శ్రీకాంత్ మాట్లాడుతూ సబ్‌స్టేషన్ పరిధిలోని లోపట్నూతల, వనంబావి ఫీడర్లకు ఉదయం 4.30 మధ్యాహ్నం 1.30గంటల వరకు నిరంతరాయంగా 9గంటల వ్యవసాయ విద్యుత్ సరఫరా అవుతుందన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్‌కు ఛార్జి చేయిస్తున్న అధికారులు

వైఎస్సార్‌సీపీలో 50 కుటుంబాల చేరిక

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని చిలంకూరు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు సోమవారం జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సుధీర్‌రెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. గ్రామంలోని ఐసీఎల్ గేటు వద్ద సమీపంలో నివాసం ఉండే నల్లమేకల శేఖర్‌రెడ్డి, నల్లమేకల కుమార్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ముత్తరాసు శివ, ఎ.రాజశేఖర్, వి.పవన్‌కుమార్‌లతో పాటు మరో కొన్ని కుటుంబాలు చేరాయి. వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

భగవద్గీత బోధించిన శ్రీకృష్ణుడే జగద్గురువు

జమ్మలమడుగు: భగవద్గీతను బోధించిన శ్రీకృష్ణుడే జగద్గురువు అని త్రైత సిద్ధాంత హిందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి అధ్యక్షుడు రంగనాయకులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని గూడెంచెరువు గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చలపతి, నారాయణ రెడ్డి అమరావతి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

'ప్రసాద్' పథకంలో పుష్పగిరిని అభివృద్ధి చేయాలి

కడప కల్చరల్ : కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా గల ప్రాచీన దేవాలయాల పునరుద్ధరణ, అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ప్రసాద్ పథకంలో మన జిల్లాలోని పుష్పగిరిని కూడా చేర్చాలని ఇంటాక్ సభ్యుడు, న్యాయవాది సట్టి భారవి కోరారు. సోమవారం డీఆర్వో గంగాధర్‌గౌడ్‌ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. పుష్పగిరి క్షేత్రానికి రాష్ట్ర వ్యాప్తంగా గొప్ప పేరుందని, ఎన్నో విశిష్టతలుగల ఈ ఆలయాన్ని రక్షించుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇలాంటి విలక్షణమైన ఈ పుణ్యక్షేత్రాన్ని కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకంలోకి మార్చి దాని అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అధికారులు ఈ పథకాన్ని వర్తించేలా మార్చగలిగితే కేంద్ర ప్రభుత్వం నుంచి పుష్పగిరి అభివృద్ధికి రూ. 40 కోట్లు నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. ఆ పథకంలోని దేవాలయాల పర్యాటకం విభాగంలో దీన్ని చేర్చేందుకు కృషి చేయాలని కోరారు.

అందరికీ ఇళ్లు అందజేతే లక్ష్యం



మాట్లాడుతున్న మెప్మా సీఎంఎం గంగులయ్య

పులివెందుల రూరల్ : ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మించాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న కాలనీల పేరుతో నిర్మిస్తున్నారని మెప్మా సీఎంఎం గంగులయ్య అన్నారు. సోమ వారం పట్టణంలోని భాకరాపురం సచివాలయంలో వలంటీర్లు, ఆర్పీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌసింగ్ కాలనీకి సంబంధించిన లబ్ధిదారులతో రూ.35వేలు త్వరగా కట్టించే విధంగా చూడాలన్నారు. ఇళ్లు పూర్తి చేసిన వెంటనే లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రటరీ విజయ్‌భాస్కర్, నాయుడు, పాల్గొన్నారు.

ఇనాం భూములపై సర్వహక్కులు కల్పించాలి

జమ్మలమడుగు: ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూములను అమ్ముకునే సౌలభ్యంతోపాటు తరతరాలుగా అనుభవించే వారికి సర్వహక్కులు కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూ ములను అమ్ముకునేవిధంగా వీలు కల్పించాలని కోరారు.అనంతరం ఆర్డీఓ జి.శ్రీనివాసులుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డప్పు కార్మికుల నాయకుడు నాగభూషణం, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలయ్య, ఓబులేసు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తున్న అధికారులు

బీజేపీతో రాయలసీమకు ఉపయోగం లేదు

ప్రొద్దుటూరు : బీజేపీ వల్ల రాయలసీమకు ఎలాంటి ఉపయోగం లేదని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాయలసీమ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నామని ప్రకటించారని, కానీ ఇప్పటి వరకు రాయలసీమకు బీజేపీ ఎటువంటి న్యాయం చేయలేదని ఆయన పేర్కొన్నారు. సిద్దేశ్వరం బ్రిడ్జి కం బ్యారేజి కావాలని రాయలసీమ వాసులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదని తెలిపారు. రాయలసీమ ప్రాంతానికి నష్టం చేసే అప్పర్ భద్ర ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈ– పంట నమోదుపై అవగాహన

పులివెందుల రూరల్ : పట్టణంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఏఓ నాగలక్ష్మి, హెచ్ఓ రాఘవేంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం 2023– 24 సంవత్సరానికి సంబంధించి ఈ–క్రాప్ పంట నమోదుపై గ్రామ రెవెన్యూ అధికారులు, రైతు భరోసా కేంద్ర అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు పొలాన్ని సందర్శించి రైతు సాగు చేస్తున్న పంటలను అప్‌లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర అసిస్టెంట్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ–క్రాప్ నమోదులో శ్రద్ధ తీసుకోవాలి

చక్రాయపేట : ఈ–క్రాప్ నమోదులో రైతులు నిర్లక్ష్యం వహించకుండా వలంటీర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ శివారెడ్డి పేర్కొన్నారు. సోమవారం చక్రాయపేట ఎంపీడీఓ కార్యాలయంలో 2023–24 ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలకు ఈ–క్రాప్ నమోదుపై వీఆర్‌ఓలు, సర్వేయర్లు, ఆర్‌బీకే సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ రాజసింహ నరేంద్ర, ఎంపీడీఓ శివారెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి నవంత్‌బాబు, వేంపల్లె హెచ్ఓ రెడ్డయ్య హాజరై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందే ప్రభుత్వ పథకాలు ఈ–క్రాప్ ఆధారంగా ఇస్తారన్నారు. కాబట్టి పంట సాగు చేసిన ప్రతి రైతు నమోదు చేసుకోవాలని, ఆ విషయంలో వలంటీర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సాగులో ఉన్న ప్రతి సర్వే నెంబర్ ఈ–క్రాప్ చేయాలన్నారు.



పులివెందుల : ఈ-క్రాప్ నమోదుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ప్రాజెక్టులు, పంట కాలువలను పూర్తి చేయాలి

వేంపల్లె : రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న గాలేరు – నగరి, తెలుగుగంగ, రాజోలు, హంద్రీ నీవా, వెలిగొండ ప్రాజెక్టులు, పంట కాలువల పూర్తికి నిధులు కేటాయించాలని, నికర జలాలు కేటాయించి ప్రతి గ్రామానికి తాగు, సాగునీరు అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుబ్రహ్మణ్యం, సీపీఐ నియోజకవర్గ ఏరియా కార్యదర్శి వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వేంపల్లె ఎస్టీయూ కార్యాలయంలో రాయలసీమ ప్రాజెక్టుల భారీ సభకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుంచి ప్రాజెక్టుల పరిశీలన చేపడుతున్నట్లు చెప్పారు. ఆగస్టు 6న ప్రాజెక్టుల మహాసభల పేరుతో రాయలసీమ ప్రాజెక్టులపై భారీ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

సేవకు సలాం



కష్టసమయంలో తోడుగా..

పట్టణంలోని సీఎస్‌పురం సచివాలయ పరిధిలో అర్చన అనే వలంటీరు తన పరిధిలోని కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు చేరవేయడంలో ఎంతో సహాయం చేస్తోంది. లబ్ధిదారులను గుర్తించి వారికి అండగా నిలబడుతోంది. రంగనాయకమ్మ అనే మహిళ భర్తను కోల్పోయి ఉన్న ఒక్కకూతురిని చూసుకోలేని ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నప్పుడు వలంటీరు అర్చన ఆమెకు అండగా నిలబడింది. వితంతు పింఛనుకు దరఖాస్తు చేయించి ఇప్పించింది. అలాగే రంగనాయకమ్మ కాపు నేస్తం పథకానికి అర్హురాలిగా గుర్తించి ఆమెకు పథక లబ్ధి అందేలా చేసింది.

– పులివెందుల



రంగనాయకమ్మకు పింఛను డబ్బు అందిస్తున్న వలంటీరు అర్చన

మా ఇంటి పెద్ద కుమార్తె వలంటీరు



నేను భర్తను కోల్పోయి కష్టాల్లో కూరుకుపోయాను. ఉన్న ఒక్క కుమార్తెకు పెళ్లి చేసి పంపడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాను. నా కష్టాలను గుర్తించిన మా వలంటీరు అర్చన నాకు అండగా నిలబడింది. వితంతు పింఛను ఇప్పించి కష్టాలు తీర్చడంలో సాయపడింది. ఆ తర్వాత నేను కాపు నేస్తానికి అర్హురాలినని గుర్తించి ఆ పథక సాయం అందేలా చేసింది. నా కష్టాలను తీర్చిన వలంటీరు నా ఇంటి పెద్ద కుమార్తె స్థానంలో నిలిచింది. ఆమెకు ఎప్పుడూ రుణపడి ఉంటా.

- రంగనాయకమ్మ, సీఎస్‌పురం, పులివెందుల

అర్హులకు అండగా నిలుస్తూ..



రాములుకు పింఛను ఇస్తున్న వలంటీరు వసంత

నల్గొండు వారిపల్లె గ్రామానికి చెందిన వలంటీరు వసంత కరోనా సమయంలో తన పరిధిలోని కుటుంబాలకు ఎంతో అండగా నిలిచింది. పింఛను కోసం కార్యాలయాల చుట్టూ తిరిగేవారిని గుర్తించి వారికి పింఛన్లు అందేలా చేసింది. కరోనా సమయంలో ఒకరింటికి మరొకరు వెళ్లలేని స్థితిలో కూడా వలంటీరు వసంత సమయానికి లబ్ధిదారులకు పింఛను అందించేది. ఆరోగ్యపరమైన సూచనలు చేస్తూ అందరికీ సాయపడింది.

– పులివెందుల రూరల్

వలంటీరు సేవలకు వెలకట్టలేం



మా వలంటీరు వసంత కరోనా సమయంలో మా కుటుంబానికి ఎంతో అండగా నిలిచింది. ఊర్లో చాలామంది పింఛను ఇప్పించాలని కార్యాలయాల చుట్టూ తిరుగుతుండడం చూసి వారికి పెన్షను మంజూరు చేయించింది. ప్రతినెలా ఒకటవ తేదీనే ఇంటికి వచ్చి పింఛను అందజేస్తోంది. ఆమె చేస్తున్న సేవలకు వెలకట్టలేం.

- రాములు, నల్గొండువారిపల్లె, పులివెందుల మండలం

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయ ఆధ్వర్యంలో జరుగుతున్న జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26న పెండ్లిమర్రి, వేంపల్లెలో ఉదయం 10.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ఆయా ఎంపీడీఓ కార్యాలయాల్లో, 27న కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఉదయం, మధ్యాహ్నం సీకే దిన్నె ఎంపీడీఓ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహిస్తామన్నారు. కడప శివార్లలోని కొప్పర్తిలో ఉన్న అల్ డిక్సన్ కంపెనీలో ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువతకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఆయా ఎంపీడీఓ కార్యాలయాల్లో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. వివరాలకు 63059 92081, 95243 52809 నెంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

కమలాపురం: మండల పరిధిలోని సంబటూరు గ్రామం నుంచి మొలకవారిపల్లె మధ్య నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను సోమవారం రాష్ట్ర ఉద్యాన సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. కమలాపురం సమీప గ్రామాల్లో గుంతలమయమైన రోడ్లను గమనించి ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి సీఎం దృష్టికి తీసుకుని వెళ్లారని తెలిపారు.

ఇటీవల కమలాపురం పర్యటనకు వచ్చిన సీఎం జగన్ మోహన్‌రెడ్డి సంబటూరు నుంచి కమలాపురం, ఖాజీపేట రోడ్డు వరకు 4.3 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3. కోట్ల 28 లక్షలతో శంకుస్థాపన చేశారన్నారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షుడు శివ, సునీల్, ప్రసాద్, జనా పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సంబటూరు ప్రసాద్ రెడ్డి

రుణాలు చెల్లించి సంఘాల అభివృద్ధికి కృషి చేయండి

వేముల : జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ద్వారా తీసుకున్న రుణాలను వెంటనే చెల్లించి సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని ఆ సంస్థ ఈడీ డాక్టర్ రమణారెడ్డి సూచించారు. సోమవారం స్థానిక పాత ఐటీఐలో జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ ఆధ్వర్యంలో గొర్రెల పెంపకందారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009 నుంచి 2011 వరకు ఎన్‌సీడీసీ ద్వారా పొందిన రుణాలకు సంబంధించి బకాయిలను వెంటనే చెల్లించాలని సూచించారు. రుణాలను చెల్లించినట్లయితే సహకార సంఘం చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సకాలంలో రుణాలు చెల్లించిన వారికి రుణాల మంజూరులో ప్రాధాన్యత ఇస్తామన్నారు. సంఘం జిల్లా ఛైర్మన్ నాగ మల్లేశ్వరయ్య, వైస్ ఛైర్మన్ పెద్ద ఓబయ్య, సహాయ సంచాలకులు గీతాప్రియ, పశువైద్యాధికారి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్‌సీడీసీ ఈడీ రమణారెడ్డి